

# ఎవడేం చేసి పోతాడో ఏమో!

అవసరాల
రామకృష్ణా రావు

ప్రతి కత్తికి రెండు పక్కలా పదును గల అంచులు వుండక పోవచ్చును గాని ప్రతీ వాదనకీ ఇరువైపులా ఉండి తీరతాయి. అందులో వాదించేవారు కక్షతోనూ కవ్వింపుతోనూ కాక అమాయకత్వంతో పాటు హాస్యం కూడా కలగలిపి వాదిస్తూంటే, ముఖ్యంగా ఏ మాత్రం లెక్కకు తగిలినా ఉడుక్కోకుండా తేలిగ్గా తీసుకుంటే, చర్చ గొప్ప రసవత్తరంగా ఉంటుంది వినడానికి. ఓ ఆదివారం మధ్యాహ్నం భోంచేసి ఇలా కప్పు మూశానో లేదో ఇలాంటిదే ఒకటి వివాద్ వినుక్కుంటూ ఉండిపోయాను. అలా అప్పుడు వినుక్కున్నందుకు ఇప్పుడు విమ్మంటుంది నా మనసు. నిద్ర సుఖమేగాని అంత కంటె సుఖం అందించేవి జీవితంలో చాలా కొన్ని లేకపోలేదు మరి!

ఇక్కడ ఇంకోటి చెపాలి మీకు. వాదించుకున్నప్పుడు వయో భేదాలు పాటించడం మా ఇంట్లో అలవాటు లేదు. పొత్తిగా పది పన్నెండేళ్ల గుంటలకయితే అవకాశం యివ్వంగాని పద్దెనిమిదేళ్ల చెల్లాయి అయినా అరవై అయిదేళ్ల తాతతో ఢీ అంటే ఢీ అనడానికి పర్మిషను ఉంది. ఇక్కడే మాట్లాడుకోవాలి అనే నిబంధన కూడా మేం లక్ష పెట్టం. సినిమా హాలయినా రైల్వే ప్లాట్‌ఫాం అయినా ఆఖరికి ఆ రైలు పెట్టయినా మాకొకటే. అది మా ఇంట్లోనే అయితే మాకు అడ్డేముంది? మా యింటి కొచ్చిన కోడళ్లూ అల్లుళ్లూ కూడా మాకంటె ఒకాకు యీ విద్యలో ఎక్కువ చదువుకున్న వాళ్లే. పైవాళ్లు వింటే 'ఈ కుటుంబ సభ్యులు ఇరవై నాలుగ్గంటలూ కొట్టుకు చస్తున్నారేమో' అనుకుంటారని ఒకప్పుడు సిగ్గుపడినా 'ఇంత ఫ్రీగా నిస్సంకోచంగా ఎందరు డిస్కస్‌చేసుకో గలగరు గనుక!' అనే తృప్తిలో ఎంతో గర్వం కలుగుతూ ఉంటుంది నాకు.

"ఈ రణగణ ధ్వనిలో నిద్ర కూడా ఏమిటి? అయినా ఇంతటి ముఖ్య సమస్య మీద చర్చ జరుగుతూంటే మొద్దు నిద్రకి ఎవడికి మాత్రం హక్కు ఉంది? రవణ గాడ్ని నువ్వు తీసుకు వస్తావా, పిలక పట్టుకు నేను లేపుకు రానా?'' అని మా చిన్న బావ చిన్నక్కని బయలుదేరదీస్తూంటే

"అంత అవసరం లేదు లేవోయ్, నేను వస్తున్నాను. మీరు పడుకుంటారా, ఒకర్ని పడుకోనిస్తారా? తిన్నది అరక్క పోతే లోకంలోని 'అన్ని భోగట్టాలూ మనకే' అని కోపం నటిస్తూ, లుంగీ సవరించుకుంటూ ఉయ్యాల బల్ల మీదున్న మా అమ్మని జరగమని అక్కడ బైఠాయించాను నేను.

'ఎవరి గొడవో అయితే మన కెందుకురా, ఇవాళ మన పద్మకి పొద్దున్నే స్పెషల్ క్లాసు ఉందికదా. వెళ్లొస్తుంటే ఏమైందో తెలుసా? వాడు వినేదేదురాబోలు. ఏమైందో చెప్పవే' 'అమ్మ చిన్నపల్లి వైపు చూపింది. అదింకా చెప్పేలోగా మా పెద్ద బావ ఓ చురక అంటించాడు.

"అంతగా అలంకరించుకుని వెడితే ఏమైనా అవుతుంది మరి!" ఇంతకీ ఇక్కడో ఫామిలీ జోక్ చెప్పాలి. పెద్ద బావ పెళ్లి చూపులకి వచ్చినప్పుడు 'ఏమోయ్ పెళ్లి కూతురు నచ్చినట్టేనా?' అని అడిగారట. ఈ మాటకి అతను జవాబు చెప్పేలోగా అక్కడున్న ఆనాటి ఎనిమిదేళ్ల మాచెల్లాయి పద్మ 'నాకు మాత్రం పెళ్లి కొడుకు బాగా నచ్చాడు సుమా!' అందట! అప్పుడు బతికున్న మా మామ్మ 'అలాగైతే వదవ కానా! ముహూర్తందాకా ఆగుతావా. ఈ రాత్రికే పుస్తి ముడుపు ఏర్పాటు చెయ్య మన్నావా?' వేసిన మరో జోకు కూడా ఇప్పటికీ ఫ్రెష్‌గా మేం చెప్పుకుంటూ ఉంటాం. అప్పటి చిట్టిలక లాంటి మా పద్మ యీ పదేళ్లలో సినీనటి రేఖనిమించి తయారైంది. పెద్దబావ ఆ మాట అనలేదు గాని దాన్ని వెంటబెట్టుకు పోయిన వారిది తప్పు అని వారికైనా అనిపిస్తూ ఉంటుంది.

'నీ చెల్లెలయితే ఇలాగే అంటావా బావా?' అని ఎదురుప్రశ్న వేసింది పద్మ. కొంటె తననికో నిజంగానో మరి!

"అనను. ఏంచేస్తానో ఏమీ అనుకోపోతే చెబుతాను." దాన్ని అక్షరాలా అమలు చెయ్యమంటే కష్టం గాని నీ అభిప్రాయం వినడానికి మాకేం అభ్యంతరముంటుంది?



దాని మీద మాకు ఎవరికి తో ంది వారు ఎలాగా అనుకుంటాం. సొం కబుద్ధి, తన కంటూ ఓ వ్యక్తిత్వం  న్న మనిషి అలా అనుకోకుండా ఉం  డు కదా! [illegible] యివ్వగలమయ్యా అల్లుడూ!' అన్న నాన్న మాటకి మా పెద్దబావతో  అందరం నవ్వుకున్నాం. చర్చ అనేది  ద్దులు దాటి  ద్రేకాలు పెరిగిపోకుండా ఎ  టికప్పుడు  చేత్తో పట్టుకునే నా  అంటే అందుకనే అందరికీ అంతగౌ వం 'చెప్పే  దో అతన్ని చెప్పనివ్వకుండ మీ రెందు కంట?' అని అమ్మ విసుకు ంది. పెద్ద బావ కొనసాగించాడు. 'పద్మ నాకూ పది హేనేళ్లు తక్కువ వేదాలేమ. నా వంతుకి నాకు ముగ్గురు ఆడపిల్లలు కల నే కలిగారు ఇవాళ యిలానే పొద్దుట ని  లేచేసరికి. పుస్తకాలు పట్టుకుని ప్రైవేటు క్లాసంటూ పద్మ ఎదు  పడితే నాకే  చ్చెమటలు పోశాయి మరి!' ''ఆమాటలు  లుగురిలో చెప్పుకోడానికి సిగ్గంత లేక పో యిందో!'' అంటూ పెద్దక్క మొగుణ్ణి  గులుకోక పోతే వాన్ని  వారిస్తూ ' లుగురిలో నిజం చెప్పలేక పోతే సిగ్గు  డాలి గాని చెప్పగలిగినందుకు సిగ్గెందుకే, గర్వ పడాలి గాని. ఇంతకీ పద్మ అడిగిన ప్రశ్నకి [illegible]' అని బావ  పు చూశారు. 'మా చెల్లయి  మరొకరి చెల్లలయినా మరీ పది మందిని  కర్షించేలా సింగారించు కోవడం తప్ప మామ గారూ:....' పెద్దబావ చెప్పేది చెప్పనివ్వ కుండా పక్కగదిలోంచి వదిన  లాత్తుగా వచ్చి అటకాయించింది. ఇలా టి ఇంటి డిబేట్  అంటే ఆవిడకు  స్టమంట. సాధారణంగా గది తెల్పుదు దగ్గరగా వేసు కుని ఏ ఇంగ్లీషు నవలో చదువు కూడుం టుంది. వచ్చిందంటే చాలా   కంగా వాదిస్తుంది.

"ఇందాకట్నుంచి వింటున్నా . ఇవాళ మీ ధోరణి మరీ అన్యాయంగా ఉంది. అన్నయ్యగారూ. చదువుకున్న  ల్లి కాలే జీకి వెదుతూంటే సీట్గా ముస్తా  వెళ్ళక విజయనగరం రథయాత్రలో అమ్మిన పేడు బొమ్మలా- అవతరించి  అప్ప లమ్మలా వెళ్లాలనాలని ఉద్దేశం మీకేం, ముగ్గురు ఆడ పిల్లల్ని కాదు, ము   మంది మనవల్ని ఎత్తుకున్నా రూపాయి కి రెండి






సెక్స్ సమస్యల భయాందోళనలను పారద్రోలే డా॥ సమరం రచన

▲ వయస్సు వచ్చినా వక్షోజాలు పెరగపోతే ?
▲ మగవారికి వయసులో రావలసిన గడ్డాలు మీసాలు రాకపోతే ?
▲ మొటిమలులేచి ముఖసౌందర్యాన్ని పాడుచేస్తూవుంటే?
▲ మొదటి రాత్రి అనుభవం మదిలో మధురాతి మధురంగా నిలిచిపోవాలంటే ?
▲ రతిలో సుఖాల్ని చూపించే యోని శీర్షం గురించి తెలుసా ?
▲ రతిలో సుఖప్రాప్తి పొందడం ఎలా ?
▲ ఎన్నిసార్లు పాల్గొనవచ్చు ?
▲ స్త్రీలలో రతిలో నొప్పి ఎందుకు ? దాని నివారణోపాయం ?
▲ రతిపట్ల జడత్వం స్త్రీలకువస్తే పోగొట్టటం ఎలా ?
▲ రతి నిషేధాలేమిటి ? జ్వరంతో ఇతర సుస్తీలతో బాధపడుతున్నప్పుడు రతి క్రీడలో పాల్గొనవచ్చా ?
▲ వీర్యంపోతే బలం పోతుందా ?
▲ ఒక్కొక్క వీర్యకణం అరవై రక్తపుబొట్లకు సమానమా ?
▲ వీర్యోత్పత్తికి ఏం చేయాలి ?

ఇలాంటి 214 సందేహాలకు

సెక్స్-సైన్స్

మొదటి భాగం చదవండి! వెల.10 రూ॥లు

ముందుగా మీ దగ్గరి బుక్ స్టాల్స్ లో అడగండి- లేదా అడ్వాన్స్ పంపిన వి.పి.పి. లో పంపగలము.

నవభారత్ బుక్ హౌస్

[illegible]

చ్చినా దొరకని అప్పుడు కోపిష్ఠి మొక్కజొన్న పొత్తులా ఉండగలరు ప్రకృతి పక్షపాత బుద్ధి వహించిన ఆడదాన్ని నేనూ మా పెద్ద వదినా రెండు మూడు కానుపులకే సాయంకాలం చవకగా అమ్మబడే పావలాకి అయిదు కంజామ పళ్ళలా ఎలా తయారయామో చూడండి. ఆడదాని ఒంటిమీద ఏ అందచందాలు నిలిచినా పెళ్ళయి పిల్లలు పుట్టేవరకే. ఆ నాలుగు రోజుల పాటయినా పాపం వాళ్ళని ముచ్చట తీరా అలంకరించుకోనివ్వండి" అని నాలుగూ గబగబా అనేసి తన గదిలోకి వచ్చినట్టే వెళ్లి పోయింది. కాస్సేపు హాల్లో ఎవరూ వూహించని నిశ్శబ్దం రాజ్యమేలింది. ఈలోగా ఎప్పుడు వెళ్లి వచ్చిందో మా సుబ్బులత్త పెద్ద గిన్నెతో కాఫీ పట్టుకొచ్చింది. అవి అందరికీ కూచున్న చోటికి అందించడంలో మా చెల్లెళ్లిద్దరూ సాయం చేశారు. ఆ కార్యక్రమం పూర్తికానిచ్చి. "మనప్పుడు నాన బోశాను. ఇక్కడ కబుర్లు చెబుతూ కూచుంటే అక్కడ దాన్ని రుబ్బేదెవరు? అని అమ్మ లేచినిలబడింది. ఆ చర్చ అక్కడితో చప్పగా ఆగిపోటం నాకేం నచ్చలేదు.

"వెధవ్వుగాని కూచోవే.... ఇప్పుడే కదా కాఫీలు తాగేం.... అయినా ఇవాళ పద్మకి ఏం జరిగిందో సరిగ్గా చెప్పనేలేదు? మళ్లీ ఆ మోహన్ గాడేనా అల్లరి పెట్టింది." అని అడుగుతూ తర్కానికి మరోసారి అందర్నీ తయారు చేశాను. అనుకోకుండా నాకు మా చిన్నక్క సపోర్టిచ్చింది.

"నీలోక జ్ఞానానికీ వాదనా పటిమకీ ఎప్పుడూ పై చెయ్యి నీదిగా ఉండేదిగాని బావా, ఈ సారి మాత్రం ఎత్తుగడలోనే చిత్తు చిత్తు అయిపోయావు. ఆడపిల్లల్ని అల్లరిచేసేందుకు ప్రోత్సాహం ఇచ్చేటంతగా ఎందుకు అలంకరించుకోవాలని టీనేజ్ గర్ల్సని తప్పు పట్టడంలోనే ఉంది నీ వాదనలో బలహీనత అంతా. మగాడి దుర్మార్గానికి ఆడాళ్లేకాదు మగాళ్లు కూడా మండి పడి పోతున్న రోజులివి. ఏరోజు ఏ పేపర్లో చూసినా మానభంగం కేసులే. ఇంతగా స్త్రీ జాతికి సానుభూతి లభిస్తున్న యీ రోజుల్లో కూడా నువ్వు వాళ్ళనే తప్పు పట్టడం ఎందుకు?"

"ఎందుకా? గాలి వాటుకి దిశమార్చే గాలికోడిని కాదు గనకే 'సభాష్' అని వృష్టు తట్టుతున్న మా నాన్నతో నేనూ చిన్న బావా కూడా చేతులు కలిపాం.

చిన్నక్క నిలగీసి నందుకు కుంగి పోనూ లేదు. మా ప్రోత్సాహానికి పొంగి పోనూ లేదు. తన విశ్వాసమే తన వ్యక్తిత్వమే తనకు తోడుగా నిండు గంభీర స్వరంతో పెద్దబావ మొదలెట్టేడు. అతనికేదైనా కాస్త ఉత్సాహం కలిగించే విషయం ఉందంటే అది ఆ వేళకి వదిన ఎదురుగా వచ్చికూచోడమే. మా చిన్నక్కని సంబోధిస్తూ పెద్ద బావ ఆరంభించాడు.

"ఇంతగా స్త్రీ జాతికి సానుభూతి లభిస్తున్న ఈ రోజుల్లో కూడా.... అని కదూ పార్వతీ నువ్వు అన్నావ్? అదేం సంతోషించవలసిన విషయమా. ఒకరు తనని చూసి జాలి, సానుభూతీ చూపవలసిన స్థితిలో ఉండడం స్త్రీ జాతికేం గౌరవ ప్రదం వమ్మా? స్త్రీకి పురుషుడేమైనా ప్రేమ అంటూ చూపించగలిగితే అది ఆమె తనను తను రక్షించుకోనేలా, తనకు తానుగా ఓ వ్యక్తిత్వం రూపు దిద్దుకొనేలా దోహదం చెయ్యడం. అదిగాక యీ ఏడు జరిగిన మానభంగాలు లెక్కెట్టుకుంటే మీదటికి రెట్టింపు అయేలా కేసులు రిపోర్టు అవుతున్నాయి. ఈ సంఖ్య వల్ల, బాలీసుల కొద్ది కురిపించిన ఖద్దరు లాల్చీ గాళ్ళ సానుభూతి వల్ల సభల వల్ల, సినిమాల వల్ల సీరియల్ నవలల వల్ల దేశంలో వ్యాపార దృష్టి అపారంగా పెరిగిందిగాని స్త్రీ జాతికేం ఒరిగింది? ఇంతకీ మానభంగం అనేది జేబులు కత్తిరించడంలా ఏకపాత్రాభినయం కాదు. అందులో ఇద్దరు పాల్గొని ఉండాలి.

ఈ సారి వదిన ఛర్రున లేచింది.

"మీ మొగ బుద్ధి పోనిచ్చుకున్నారుకాదు అన్నగారూ, ఇంతా ఉపన్యసించి మీరు తీర్పు యిచ్చింది ఇదా. మదించిన ఓ మగ పశువు అప్పుడే పూసిన పువ్వులాంటి ఓ అమాయకురాల్ని "రేప్" చేస్తే ఇద్దరూ సమానంగా దోషులే అనా తమరి నిర్ణయం? ఇంత కంటె పక్షపాత బుద్ధి ఉంటుందా?"

"చూడు చెల్లెమ్మా, ఇందాక అనేదేదో అనేసి మరి నా జవాబుకి ఎదురు చూడకుండా తలుపు వేసేసు కున్నావు. ఇప్పుడు నీ మటుకు నువ్వు ఎదురుగా వచ్చి కూచున్నావు. మళ్లీ లేచి నిలబడ్డావు. కదిలావా, చెయ్యి పట్టుకు కూచో బెట్టి మరీ చెబుతాను యీసారి. ఇందాక ఎన్నాళ్ళయినా మగాడి రూపురేఖలు నిలబడతాయనీ, ఆడదాని అందం కానుపులతో చెడిపోతుందని అది ప్రకృతి ప్రసాదించిన పక్షపాత బుద్ధి అని చెప్పావు. ఇప్పుడు నాది పక్షపాత బుద్ధి అంటున్నావు. పోనీ ఒప్పుకుందాం. ఇప్పుడిప్పుడు నువ్వు ఉదహరించిన మాటల్లోనే, ఉపయోగించిన పోలికల్లోనే, పురుషున్ని పదికాలాల పాటు బతికే బలమైన పశువుగానూ, స్త్రీని ఈ రోజు వికసిస్తే రేపు వాడిపోయే పువ్వుగానూ చిత్రించావు. స్త్రీ జాతి మీదే స్త్రీ జాతి కింత చిన్న చూపు దేనికి?"

"అది చిన్న చూపు కాదు అన్నగారూ, ఉన్న విషయం చెప్పడం. పురుషుని పశు ప్రకృతి అమాయక స్త్రీ ప్రకృతిని బలి తీసుకున్న దోషంలో ఇద్దర్నీ సమనేరస్తులుగా నిర్ణయించే మీ అవకతవకని బయట పెట్టడం."

"ఈ సంగతి నేను చెప్పింది కాదు చెల్లెమ్మా. శరీర నిర్మాణ శాస్త్రం అలా చెబుతోంది. తాగించిగాని, మత్తు మందు ఇచ్చిగాని, ఇతరుల సాయంతోగాని, మరే ఉపాయాల వల్లనైనా గాని ఓ పురుషుడు ఓ స్త్రీని లొంగ దీసుకో గలడేమో గాని, వయస్సుకు తగిన శారీరక మానసిక ఎదుగుదలా ఆరోగ్యమూ ఉన్న ఏ స్త్రీనైనా ఆమె సహకరించందే పురుషుడు ఆక్రమించుకోలేడు సుమా!"

వదిన రెండు చెవులూ మూసుకుంది.

"మరీ ఇంతటి అసభ్య ప్రచారమా అన్నయ్యగారూ!" అంటూ ఈసారి నవ్వు కలుగజేసుకున్నారు.

"మనకి తెలీనివన్నీ అలాగే అని పిస్తాయి గౌరీ! ఇంత వయసు వచ్చినా నాకే మొన్న మొన్నటిదాకా యీ సంగతి తెలీదు! ఆ మధ్య ఏదో రిఫరెన్సు కావలసి వచ్చి యీ విషయమై ఓ స్టాండర్డు బుక్ తీసి చూశాను. పెద్దల్లుడు చెప్పిందినిజమే"

"ఏమయినా మీరూ...."

"మొగాళ్లే కదా అను, తప్పులేదు.... మనింటి ఎదురుగా ఎవరో లేడీ డాక్టరు అద్దెకు దిగిందని విన్నాను. ఈసారి నువ్వూ మీ అత్తయ్యా వెళ్ళి వెరిఫై చేసుకురండి."

అనే నాన్న మాటకీ అందరం నవ్వే

కాం వదినా పద్మలతో సహా. "ఇంతకీ అన్నగారు చిన్న మరదలికి ఏ సందేశం ఏమిటో బోధపడలేదు" అని మరో మారు ప్రశ్నించాడు చిన్నన్నా. "ఇంతకీ పద్మకి జరిగిన ఆపద ఏమిటో తెలిసి చస్తేనా, ఏంరా రవణా?" అని మా చిన్నక్క అంటే "అదేమో" అన్నాను నేను.

"నేను హడావిడిగా తిరిగి రావడం చూసి ఏదో జరిగి ఉంటుందని అమ్మ కంగారు పడిందిగాని అసలు ఏమీ జరగలేదే" అనే పద్మ జవాబుతో మరోసారి నవ్వులతో హాలంతా మార్మోగిపోయింది

"అదేమిటే" పద్మని చిన్నా అటలు పట్టించేది? వెళ్ళినదానివి వెళ్ళినట్టు తిరిగొచ్చే శావుకదా ఎదురు చూపుగా నవ్వు అప్పుడే అడుగుదామనుకున్నాను గాని మీ నాన్న ఎందుకో కేకేస్తే ఆ హడావిడిలో పడి మరచిపోయాను. ఏమీ లెక్కపోతే ఒగుర్చుకుంటూ ఎందుకు తిరిగొస్తావు?" "చెప్పవే చెల్లి, ఎందుకు వస్తావు?" అని నిలదీసింది చిన్నక్క "ఏం లేదంటే నమ్మరేం? ఏ కొంచెమైనా జరిగిందీ అంటే, అట్టే మాట్లాడితే దానికి నీ సుపుత్రుడు బాబ్జిగాడే కారకుడు" అని జరిగింది వివరించింది పద్మ.

చిన్నక్క ఏకైక పుత్రరత్నం ముద్దు పేరు బాబ్జీ. ఎనిమిదేళ్ళ గడుగ్గాయి. తనతో రోజూ కాలేజీకి వచ్చే పక్కింటి లక్ష్మీ కాంతం వాళ్ళమ్మ యింట్లోకి రాని కారణం చేత ఆ పూట ప్రవేటు క్లాసుకి రానందిట. పద్మ ఒక్కర్తీ వెళ్ళలేక బాబ్జిగాని కాలేజీకి దిగబెట్టమందిట. అర్ధరూపాయి లంచం ఇస్తే వస్తానని వాడు ఒప్పుకున్నాట్ట. రెండు పావలాలు పట్టుకుని బాబ్జి బయలు దేరిందిట పద్మ. ఇంటిమించి పదడుగుల దూరం వచ్చాక సగమయినా చేతిలో పడితేగాని ముందుకి సాగనన్నాడుట బాబ్జి. పద్మ ఓ పావలా వాడి చేతిలో పెట్టిందిట. పొరపాటున అది చెల్లని సత్తు పావలాట. "మంచిది ఇదిగో తీసుకో .... అక్కడి కెళ్ళాక ఎవరైనా అడిగి యిస్తాను" అని పద్మ ఎంత చెప్పినా వాడు నమ్మలేదు. "కావాలనే, నాకు అంటగట్టాలని సత్తు పావలా పట్టుకున్నావు. ఇంకా నయం మధ్యలో చూసుకున్నాను. ఇంకా నిన్నెవడు నమ్ముతాడే సత్తురాచిప్పలా మొహం





సెక్స్ సమస్యల భయాందోళనలను పారద్రోలే డా॥ సమరం రచన

- స్వప్న స్ఖలనాలవల్ల నరాల బలహీనత కలుగుతుందా?
- శీఘ్ర స్ఖలనం కాకుండా ఆపడం ఎలా?
- కామ సామర్థ్యం తక్కువనిపిస్తే ఏం చేయాలి?
- పురుషాంగ పరిమాణం గురించి మీకు భయ సందేహాలున్నాయా?
- వయసుకు తగినట్లు పురుషాంగం పెరగకపోతే ఏం చేయాలి?
- స్త్రీల మర్మావయవ సమస్యలూ, యోని వదులైతే ఏం చేయాలి?
- హస్తప్రయోగంవల్ల అంగం చిన్నదవుతుందా? లైంగిక పటుత్వం పోతుందా?
- స్త్రీలలో హస్తప్రయోగాన్ని గురించిన భయాందోళనలు పోగొట్టడం ఎలా?
- నపుంసకత్వం పోగొట్టుకోవడం ఎలా?
- అంగ స్తంభన వైఫల్యం గురించి అనవసరపు భయాలు ఎలా పోతాయి?

ఇలాంటి 185 సమస్యల భయసందేహాలను పారద్రోలే


సెక్స్-సైన్స్

రెండవ భాగం చదవండి. వెల 10 రూ॥లు

మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి. లేకపోతే అడ్వాన్సు పంపిన V.P.P.లో పంపగలము.

నవభారత్ బుక్ హౌస్

ఏలూరు రోడ్, విజయవాడ-2.




నువ్వానూ" అని అక్కణ్ణుంచే ఝంటికి పరుగుచ్చుకున్నాడు. వాణ్ణి అనుసరించక తప్పలేదు పద్మకి.

అంతవరకూ జరిగిన సీ యస్ డిస్కషన్ అందరూ మరచిపోయి, ఆవాళ పొద్దుట జరిగిన సరదా సంఘటన పదే పదే తలుచుకుని నవ్వు కడంలో పడిపోయాము.

"అదేం పెదబావా యింకా సీరియస్ గానే ఉందేం నీ మొహం?" అంది పద్మ అడిగింది. మేమందరం తెల్లబోయి అటు చూశాం "అవును" నిన్ను చూస్తే నాకు నాకు ఒళ్లు మండిపోతోంది"

"అదేం నేనేం చేశాను?" అంది పద్మ అర్థంకాక.

"గజ్జల గుర్రంలా ఎదిగావు. గన్వంత వ్యక్తిత్వంకూడా పెంచుకోలేకపోయావు. నిండా చూస్తే అరమైలులేదు మీ కాలేజీ. పట్టపగలు ఆ మాత్రం దూరం వెళ్ళ రాడానికి నీకో సాయంకావాలా. ఏదో గుంట వెధవని తోడు తీసుకెళ్ళేవా లంచంఇచ్చి? పోనీ మీ చిన్నన్నకొడుకు పదినెలల బాడీగార్డుని ఎత్తుకుని వెళ్ళలేకపోయావా? ఏదైనా మొగసాయంకదా కావాలసింది. ఇంతగా ఆధారపడి బతుకుతూంటే మీది తప్పా, మిమ్మల్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్న మా మొగజాతిది తప్పా?"

జవాబు చెప్పలేం, ఓటమి ఒప్పుకునే ధైర్యంలేక, మా వదిన ఇంకొకరు అడ్డు పెట్టేలోగానే పక్కగదిలోకి తప్పుకుంది.

మా పెద్దక్క అఖరమ్మాయి నిద్రలేచి అల్లరి పెడుతూంటే సముదాయించడానికి వెళ్లిన పెద్దక్కతోపాటు అమ్మకూడా లేచి పోయింది. ఇంట్లో కావలసిన సరుకులు తేడానికి కాబోలు సంచీ తీసుకుని మా నాన్నమామ ముందునుంచే వెళ్లిపోయారు. ఏదో పండగ ధర్మమాఅని ఇంతమందిమి కలిశాం. ఇంతకీ శలవు దొరక్క మా అన్నయ్య రాలేకపోడం అనే వెలితే ఉండనే ఉంది. చెప్పొచ్చేదేమిటంటే ఆరోజు పంచాయితీ ఆఖర్న మేం అయిదారుగురం మిగిలాం. పెద్ద బావలో ఎంతో కొంత ఉపన్యాస ధోరణి ఉండేదిగాని అతని మాటల్లో ఓ ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. కేవలం తనూ తన పిల్లలూ అని కాక సమస్త మానవ ప్రగతికీ ఉపయోగపడేసే నూతనమైన సూచనలు ఎన్ని విన్నా నాకింకా వినాలనే ఉంటుంది. ఇంతకీ అతను చేసిన సుదీర్ఘమైన భరతవాక్యం ఇదీ.

"నా ఆవేదన ఒక్క పద్మని చూసే కాదు. అసలు ఆడపిల్లలు ఇంచుమించు అందరూ ఇలాగే ఉన్నారు. మేకప్ చేసుకోడానికి ఎక్కళ్ళేని టైమూ చాల నప్పుడు వ్యక్తిత్వం రూపుదిద్దుకోడానికిక ఏం మిగులుతుంది? ఆడపిల్లల్లో పోటీపడి అంతకంటె ఆడంబరంగా తయారయే మొగ స్టూడెంట్సు లేరా అంటే ఉన్నారు. కాని వాళ్లంతగా టైం వేస్టు చెయ్యరు. అదిగాక ఆ అవధులు దాటిన అలంకరణ ప్రియత్వం చచ్చేదాకా ఆడదాన్ని వదిలి పెట్టకపోడం మరో దురదృష్టకర విషయం. ఇంకా, ఇంతగా ఆడది ఎదిగిందని మనం చెప్పుకుంటున్న యీ రోజుల్లో కూడా శ్రావణ మాసంలో ఓ పావుతులం బంగారం, పెద్ద పండుగకి ఓ పట్టుచీరా ప్రతియేటా కొని యివ్వగల భర్తల్ని మాత్రమే భార్యలుదైవసమానంగాభావించడం ఘోరం పెంపుడు కుక్కకి ఓ బిస్కట్ ముక్కలా మొగుడు పెళ్లానికి ముట్టచెప్పి తక్కిన తొంభై తొమ్మిది పాళ్ళ జీవితం తనకి తను వేరుగా ఎంజాయ్ చేస్తున్నాడని ఈ అమాయకురాళ్ళు ఎప్పటికి గ్రహిస్తారు? ఓ ఖరీదైన చీర కట్టుకుని ఓ ఖరీదైన నగ పెట్టుకునేసరికి ఎక్కడిలేని వ్యక్తిత్వం తనకి వచ్చిపడిందని ఏ ఆడదైనా పగటికలలు కంటే అంతకంటె తప్పుదారి ఉంటుందా? నేనోమాట అంటే సమస్త స్త్రీ జాతీ నామీద ఒంటికాలిమీదలేస్తారు. అయినా వాళ్ళ క్షేమంకోరి ఆమాట అనక మానను. కట్టుకున్న చీరతో జాకెట్ మేచింగ్ కుదిరిందో చూసుకోడంలోనే స్త్రీ జన్మ సార్థకత ఇమిడిఉందని భావిస్తున్నారు.

కట్టుకున్న భర్తతో తమబతుకు మేచింగ్ అయిందో లేదో చూసుకోవడం అంతకంటె ముఖ్యం కాదంటారా? చదువులో. సంపాదించడంలో, ఆటపాటల్లో, జ్ఞానాభివృద్ధిలో వీటిలో కాదా ఆడది మొగాడితో సమాన స్థాయి నిలబెట్టుకో వలసింది? మొగాడు కనిపిస్తే తలుపు పక్కని నిలబడి మాట్లాడే అమ్మమ్మలా కాలం వెళ్ళిపోయింది. సమస్త జాతినీ తలుపుసందున నొక్కి ఓ ఆడదే పాలించే కాలంవచ్చింది. అయినా ఆడాళ్లు ఏం ఎదిగారు, మొగాళ్ల గడుసుదనాన్ని ఏం ఎదిరించారు? నాటికీ నేటికీ నోములూ, వ్రతాలూ, మొక్కులూ పేరంటాలూ మూతాంటులు ఆడాళ్ళవే.... పిల్లల్ని కనిపెంచమని ప్రకృతి విధించిందని అనుకుందాం. మరి ఇవన్నీ ఎవరికి ఎవరు విధించుకున్నట్టు? ఇలాంటి ఆడదాన్ని లోకువపట్టి, సిగరెట్లూ పేకాటలూ తాగుళ్లూ గర్ల్‌ఫ్రెండ్స్ వీటిలో మొగాడు కుషీ చేస్తూంటే దానికి పరోక్షంగా ఎవరు సాయం చేసినట్టు!" అప్పుడే వచ్చిన పెద్దక్కని చూసి "ఇలాంటి కబుర్లరాయుడుతో ఎలా కాపురం చేస్తున్నావ్ అక్కా?" అని నెమ్మదిగా అనాబోయి గట్టిగా అడిగి నాలిక కరుచుకుంది పద్మ 'అయిన కేవలం కబుర్లరాయుడు కాదు గనక' అంది హాస్యంగా పెద్దక్క. ఆ తర్వాత 'అది చెప్పిన

ఏ ఒక్క ముక్కా మే ఎప్పుడూ మరిచి పోలేం! పెళ్ళికి ముందు పేరుకు మెట్రిక్ పాసయ్యాను గాని వీధి వరికి పెళ్ళి అగ్గి పెట్టె తెమ్మన్నా 'ఎవ ం అనుకుంటరో' ఏంచేసి పోతారో' అ సిగ్గుముంలిన ఆడ బుద్ధిలోనే నేను ఉండే న్ని. కాపురానికి వెళ్లేదాకా ఇంతకీ మవరి నఖశిఖ పర్యం తం పరిశీలించడం వ గురించి ఆలో చించడం తప్ప లోకం మరెవరికి మరి పనీపాటు లేదా: ఈ వి యం నాకు నచ్చ జెప్పి వన్నే మనిషిగా ప్పదిదినవారు మీ బావగారే: ఇది వరకు యన రిక్షా కుదిర్చి వీధిలో వింటెడితే నేను క త్తినీ అందులో కూచోడానికి చెయ్యి ంకర్లు తిరిగి పోయేదాన్ని చెరుకు . కాపురానికి వచ్చిన ఎ వా ది కి టు ఆ వీ ధి వాలి ఊళ్లో ఎక్కడేముం ో ఆయన చెప్ప వం వి ం చే: చిన్న ప్పుడు తండ్రి, పెళ్లయ్యాక మొగుడూ, చివరికి కొడుకూ ఆడా బతికున్నవాళ్లు ఒక పెంపకంలో ఆదరి పడిఉండకూడదని ఆయన ఎంతగా చెప్పి వమ్మ నేనుగా లోచించుకొనేలా చేశారో! ఇప్పుడు లూ మీద మా పెద్ద దాన్ని హ్యాండుకి నేనే గబెట్టే స్థాయికి చేరుకున్నాను:"


ఉద్ధరించావులే:' అ ట్టు వెక్కిరిస్తూ నుంచి జారుకొంది పద్మ. ★

## మూడుపక్కలు

షాడో అందం తగ్గుతుంది
కాళ్లో పిండం తగ్గుతుంది



ఎర్రటోపీది గాడి
తెల్ల టోపీది గాటి



దణ్ణం పెట్టినాక క్షం పెట్టిన
చెయ్యి — విడి చెయ్యి!

— తనికెళ్ళ భరణి




సెక్సు సమస్యల భయాందోళనలను పారద్రోలే డా॥ సమరం రచన

- మేనరికాలు మంచివా? చెడ్డవా?
- బిడ్డకు వచ్చే వంశపారంపర్య వ్యాధులను అరికట్టడం ఎలా?
- బహిష్టులో కడుపు నొప్పివల్ల అనర్థాలున్నాయా?
- బహిష్టు వాయిదా వేయడం ఎలా?
- తెల్లబట్ట వ్యాధి ఎందుకు వస్తుంది? నివారణ ఎలా?
- కొందరికి సంతానం ఎందుకు కలుగదు? కలగాలంటే ఏం చేయాలి?
- గర్భధారణకు ఎటువంటి కామశిల్పం వుండాలి?
- ప్రసవించే సమయం, ముందుగా తెలుసుకోవడంఎలా?
- కానుపుకి ముందు, తరువాత సంయోగంలో ఎప్పుడు పాల్గొనవచ్చు?
- సిజేరియన్ ఆపరేషన్ చేయించుకున్నవారు రతి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలేమిటి?
- గర్భస్రావం రాకుండా మందులు, గర్భస్రావ పద్ధతులు మొదలైన రకాలు కావాలా?
- భర్త భార్య కంటే చిన్నవాడయితే ఆయుక్షీణమా?

పై సమాచారంతోపాటు 194 సెక్స్ సమస్యలకు సెక్స్-సైన్స్

మూడవభాగం చదవండి! వెల 10 రూ॥లు
ముందుగా మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి-
లేదా అడ్వాన్సు పంపిన వి.పి.పి. లో పంపగలము.

నవభారత్ బుక్‌హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-2